సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

మక్తల్, ఆగస్టు 4: సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఆదివారం ఎమ్మెల్యే శ్రీహరి తన నివాంలో అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షు డు విగ్నేష్, అలీమ్, ఓబులాపూర్ అంబన్న ఉన్నారు.

స్పోర్ట్స్ స్కూల్‌కి విద్యార్థులు ఎంపిక

ఎంపికైన విద్యార్థులు

మక్తల్, ఆగస్టు 4: తెలంగాణ క్రీడా పాఠశాలలకు నియోజకవర్గం నుంచి 8మంది విద్యార్థులు ఎంపికయ్యారని ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బి.గోపాలం అన్నారు. ఆదివారం ఉదయం మక్తల్ మినిస్టర్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపికకు సహకరించిన పీటీలకు ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా చౌడేశ్వరి మాత జన్మదిన వేడుకలు

చౌడేశ్వరిమాత డోలారోహణంలో పాల్గొన్న భక్తులు

నారాయణపేట టౌన్, ఆగస్టు 4: పట్టణంలోని బ్రాహ్మణవాడిలో ఉన్న చౌడేశ్వరీ మాత ఆలయంలో తొగుట వీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి జన్మదిన వేడుకలు నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి మూలవిరాట్టు విగ్రహానికి పసుపు, కుంకుమ, పంచామృతాభిషేకాలు, పుష్పాలంకరణ, నైవేద్యం, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ చేశారు. అంతకుముందు ఉత్సవమూర్తికి డోలారోహణం నిర్వహించారు. కార్యక్రమంలో తొగుటవీర క్షత్రియ సంఘం సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

ప్రకృతి వైద్యంతో దీర్ఘకాలిక రోగాలు నయం

వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

మరికల్, ఆగస్టు 4: మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో వారం పాటు నిర్వహించే ప్రకృతి వైద్యం ద్వారా దీర్ఘరాలిక రోగాలు నయం చేసుకోవచ్చని మక్తల్ బీజేపీ నాయకులు కొండయ్య అన్నారు. యువక మండలి భవనంలో ప్రకృతి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఆక్యుప్రెషర్, మాగ్నటిక్, సుజోక్, వైబ్రేషన్ పద్ధతిలో వైద్యం అందిస్తారని తెలిపారు. దీనిద్వారా మనిషిలో ఉత్సాహం వస్తుందని, రోగాలు దరిచేరవని అన్నారు. కార్యక్రమంలో యువక మండలి అధ్యక్షుడు రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, మాజీ సర్పంచ్ గోవర్ధన్, బీఆర్ఎస్ నాయకులు బసంత్, కృష్ణయ్య, వెంకటేశ్‌గౌడ్, రాజరెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపాల్, ఆంజనేయులు, బీజేపీ నాయకులు సోమశేఖర్‌గౌడ్, రాజేశ్, సురేశ్, రవి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన సభ్యులు

జడ్చర్ల, ఆగస్టు 4: ఉమ్మడి జిల్లా స్థాయి ఫుట్‌బాల్ మహిళా జట్టును ఆదివారం ఎంపిక చేశారు. జడ్చర్ల పట్టణంలోని బాలుర క్రీడా ప్రాంగణంలో జడ్చర్ల ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. 48మంది మహిళలు పాల్గొనగా, ప్రతిభ కనబర్చిన 25మంది మహిళలను ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక చేశామని అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణ తెలిపారు. ఆగస్టు 18 నుంచి నిజామాబాద్ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో తలపడేందుకు వారిని ఉత్తమ శిక్షణ కోసం సన్నాహక శిబిరానికి ఎంపిక చేశామని తెలిపారు. కార్యక్రమంలో భానుకిరణ్, మోయిన్, సయ్యద్ ఇబ్రహీం, రఘురాములుగౌడ్, రామ్‌రెడ్డి, శ్రీనివాసులు, శ్రీహరి, అన్సారి, రాములు, రామకృష్ణ, వెంకట్‌రాములు, రాజశేఖర్, నరేశ్, రామ్‌లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి

నారాయణపేట టౌన్, ఆగస్టు 4: ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని డీఆర్డీవో రాజేశ్వరి అన్నారు. బీసీ సంక్షేమశాఖ జిల్లా అధికారి కృష్ణమాచారి ఖైరతాబాద్‌కు బదిలీ కాగా ఆదివారం ఆదర్శ బీఈడీ కళాశాలలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఐదేండ్లుగా జిల్లాలో బీ సీ అభివృద్ధి కార్యక్రమాలు ని ర్వహించి అందరి మన్ననలు పొందారన్నారు. అనంతరం కృష్ణమాచారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, బీసీ వెల్ఫేర్ హాస్టళ్ల వార్డెన్లు పాల్గొన్నారు.

పనులు సరే.. పైసలేవీ?

- ఉపాధిహామీలో 2వేల మందికి అందని డబ్బులు
- రెండునెలలుగా పెండింగ్‌లోనే

ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలు

హన్వాడ, ఆగస్టు 4 : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు రెండు నెలలుగా వేతనాలు అందకపోవడంతో కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని 35గ్రామ పంచాయతీల్లో మొత్తం 2వేల మంది కూలీలు ఉపాధి హామీ పథకంలో పని చేశారు. పనులు చేసి రెండు నెలలు గడుస్తున్నా డబ్బులు ఇవ్వడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వానకాలం పంటల సాగు, విద్యార్థుల చదువులకు డబ్బుల్లేక అవస్థలు పడుతున్నామన్నారు. గతంలో వారం, వారం ఇచ్చేవారన్నారు. రెండు నెలలుగా పెండింగ్‌లో పెడితే ఎలా కుటుంబాలు గడుస్తాయని ప్రశ్నిస్తున్నారు. వెంటనే డబ్బులు చె

పనులు చేసినా పైసలియ్యరా?

ఉపాధి పనికి రెండు నెలలు పోయినం. ఇప్పటి వరకు పైసా కూడా ఇయ్యలే. చేసిన పనికి డబ్బులియ్యకపోతే కుటుంబమెట్లా గడవాలే. పిల్లల సదువులు, పొలం పనులన్నీ ఇప్పుడే స్టార్ట్ అయినవి. పనులు చేసి సారోళ్ల సుట్టూ తిరగాల్సి వొస్తుంది. వారం రోజుల్లో పైసలియ్యకుంటే ధర్నా చేస్తాం.

- చెన్నమ్మ, ఉపాధి హామీ కూలీ, హన్వాడ

ఇద్దరు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు, ఆరుగురు సర్వేయర్ల బదిలీ

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, ఆగస్టు 4:ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో సర్వేల్యాండ్ రికార్డ్స్ (భూమి కొలతల శాఖ)లో ఇద్దరు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు, ఆరుగురు సర్వేయర్లు బదిలీ అయ్యారు. మహబూబ్‌నగర్ డీఐ (డిప్యూటీ ఇన్‌స్పెక్టర్) శివకుమార్ హైదరాబాద్ అర్బన్ ల్యాండ్స్‌కు బదిలీఅయ్యారు. నారాయణపేట డీఐ మూసా మహబూబ్‌నగర్ జిల్లాకు వచ్చారు. మహబూబ్‌నగర్ సర్వేయర్ సాయిబాబ నాగర్‌కర్నూల్ జి ల్లాకు, గండీడ్ సర్వేయర్ జోగులాంబ-గద్వాల జిల్లాకు బదిలీ అయ్యారు. వనపర్తి సర్వేయర్ చిరంజీవి, జోగులాంబ-గద్వాల నుంచి ఫరీనాబేగం, నాగర్‌కర్నూల్ నుంచి అమీనొద్దీన్, నీలిమ మొత్తం నలుగురు సర్వేయర్లు మహబూబ్‌నగర్ జిల్లాకు బదిలీపై వచ్చారు.

డ్రైనేజీ పనులు వేగవంతం చేయాలి

- మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్

ఆలయంలో అన్నదానం చేస్తున్న మున్సిపల్ చైర్మన్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఆగస్టు 4: అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ సూచించారు. ఆదివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని 10వ వార్డుతో పాటు పలుకాలనీలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వరదనీరు, మురుగునీరు నిల్వ ఉండకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అశోక్‌టాకీస్ కూడలిలో అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమావాస్య అన్నదాన మండపాన్ని మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమాల్లో కౌన్సిలర్ నరేందర్, సీమ నరేందర్, శంకర్ పాల్గొన్నారు.

బీజేఎంసీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఊట్కూర్, ఆగస్టు 4: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భారతీయ మజ్దూర్ సెల్ (బీజేఎంసీ) పథకాన్ని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ గ్రామ అధ్యక్షుడు నర్సింహ అన్నారు. మండలంలోని కొత్తపల్లికి చెందిన దినసరి కూలీ జయమ్మ కొద్దినెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం ఆమె భర్త హన్మంతుకు లేబర్ పాలసీ పథకం ద్వారా మంజూరైన రూ.1.30లక్షల చెక్కును వారు అందజేశారు.

ఏఈఈ ఉద్యోగానికి ఎంపిక

ఊట్కూర్, ఆగస్టు 4: మండల కేంద్రానికి చెందిన కందికొండ తొగటి శివాని ఎంటెక్ సివిల్ ఇంజినీర్ చదివి మిషన్ భగీరథ శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ) ఉద్యోగానికి ఎంపికైంది. ఇటీవల టీజీపీఎస్సీ ఉద్యోగ పరీక్షలో ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైంది. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు ఆమెను అభినందించారు.

డిగ్రీ అడ్మిషన్లకు ఆఖరి అవకాశం

నారాయణపేట, ఆగస్టు 4: ఇంటర్మీడియట్ పూర్తి చేసుకొని ఫేస్ 1, 2, 3 డిగ్రీలో సీటు పొందని విద్యార్థులు అడ్మిషన్ పొందేందుకు ఈనెల 5(సోమవారం)న చివరి తేదీ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, దోస్త్ కో ఆర్డినేటర్ నారాయణగౌడ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. చివరి అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

దేవరకద్ర, ఆగస్టు 4 : మండలంలోని నాగన్నపల్లికి హరిజన్ బాలమణి అనారోగ్యంతో మృతి చెందడంతో నిరుపేద కావడంతో జీకేఆర్ ఫౌండేషన్ చైర్మెన్ కోన రాజశేఖర్ ఆర్థిక పాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన హరిజన్ బాలమణి ఆరోగ్యం క్షీణించి మృతి చెందడంతో స్పందించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.

సమస్యలు కొంతమేరకే పరిష్కారం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 4: పోరాటాలు, నిరసనల ఫలితంగా ప్రజాపాలన ప్రభుత్వంలో కొంతమేరకే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారమయ్యాయని, ఐక్య పోరాటాలు విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్, రవికుమార్ అన్నారు. ఆదివారం మహబూబ్‌నగర్‌లోని టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.కిష్టయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.నర్సిములు, జిల్లా కోశాధికారి వి.భాస్కర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

నేటినుంచి శ్రావణ మాసోత్సవాలు

జడ్చర్ల, ఆగస్టు 4: జడ్చర్ల మున్సిపాలిటీలోని పాతబజార్ సమీపంలో గల పెద్దగుట్ట పై వెలసిన రంగనాయకస్వామి ఆలయంలో నెలరోజుల పాటు శ్రావణమాసోత్సవాలు నిర్వహించనున్నారు. నేటి నుంచి 5వతేదీ నుంచి సెప్టెంబర్ 3వ రకు నెలరోజులపాటు నిర్వహిస్తామని ఆలయ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు రాంరెడ్డి తెలిపారు.

పాలమూరులో..

పాలమూరు, ఆగస్టు 4: మన్యంకొండ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా ఈనెల 5వ తేదీ నుంచి సెప్టెంబర్ 8వతేదీ వరకు శ్రావణ మాస ఉత్సములు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త అలహరి మధుసూదన్‌కుమార్ తెలిపారు.

ఇన్‌స్పైర్ అవార్డు పోస్టర్ విడుదల

- సెప్టెంబర్ 15 వరకు నమోదుకు అవకాశం

నారాయణపేటరూరల్, ఆగస్టు 4: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను ఆచరణాత్మక రూపంలో ఇచ్చే నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం ఇన్‌స్పైర్ అవార్డుల నామినేషన్స్ నిర్వహిస్తున్నామని, దీని కోసం ఈసారి నమోదు ప్రక్రియను సెప్టెంబర్ 15 వరకు చేసుకొనేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు డీఈవో అబ్దుల్‌గని తెలిపారు. డీఈవో కార్యాలయంలో ఆదివారం ఇన్‌స్పైర్ అవార్డు పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాల పరిధిలోని ఉపాధ్యాయులు తప్పనిసరిగా ప్రతి పాఠశాల నుంచి 5 నామినేషన్లు నమోదు చేయాలన్నారు. ఇందులో ఎంపికైన విద్యార్థి వ్యక్తిగత ఖాతాలో రూ.10వేలు జమ చేస్తామన్నారు. ఇతర వివరాల కోసం డీఎస్‌వో భానుప్రకాశ్ సెల్ నెంబర్ 9440167947ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జీసీడీవో పద్మనళిని, ఉపాధ్యాయులు మహేశ్ పాల్గొన్నారు.

సర్వేయర్ లేక ఇబ్బందులు

- మాగనూరు, కృష్ణ ఉమ్మడి మండల పోస్టు ఖాళీ

మాగనూరు, ఆగస్టు 4: మాగనూరు, కృష్ణ మండలాలకు భూ సర్వేయర్ లేక దరఖాస్తులు పేరుకుపోతున్నాయని పలువురు రైతులు తెలిపారు. రెండు మండలాలకు ఒ కే సర్వేయర్ గతంలో ఉండగా, సర్వే కోసం వివిధ గ్రామాల రైతులు తాసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగేవారు. సకాలంలో ప నులు కాక ఇబ్బందిపడేవారు. పలుగ్రామా ల్లో తరచూ ఘర్షణ పడేవారు. పోలీస్ స్టేష న్ల చుట్టూ తిరిగి ఇబ్బందిపడేవారు. ఈక్రమంలోనే మాగనూరు సర్వేయర్ జయశంకర్‌ను జిల్లాకార్యాలయానికి అటాచ్ చేశా రు. అతనిస్థానంలో ఎవరినీ కేటాయించకపోవడంతో 2మండలాల రైతులు ఇబ్బందిపడుతున్నారు. ఈ విషయమై మాగనూరు తాసీల్దార్ సతీశ్‌కుమార్‌ను వివరణ కోరగా, ఉమ్మడి మండల వ్యాప్తంగా సర్వేయర్ లేని విషయం వాస్తవమే. ఎవరినీ కేటాయించకపోవడంతో పాటు భూసర్వే దరఖాస్తుల విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

కారు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

బాలానగర్, ఆగస్టు 4: మండల కేంద్రంలో ఆదివారం ఉదయం కారు ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. నందారం గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ బాదేపల్లి యాదగిరి డ్యూటీ ముగించుకుని ఉదయం 11గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహనంపై నందారం వెళ్తుండగా, స్థానిక పతంజలి దుకాణం ఎదురుగా చౌరస్తా వైపు వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను స్థానికులు బాలానగర్ దవాఖానకు తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మహబూబ్‌నగర్ దవాఖానకు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి

మూసాపేట(అడ్డాకుల), ఆగస్టు 4 : మండలంలోని కందూరుకు చెందిన కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు నాగిరెడ్డి గ్రామస్తులతో పాటు కలిసి మంత్రిజూపల్లి కృష్ణారావు కందూరు రామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిప్రతం అంజేశారు. దేవరకద్ర పర్యటనలో భాగంగా కావున పర్యాటక అభివృద్ధి నుంచి సౌకర్యాల కల్పనకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాములు ఉన్నారు.

మంచి సీనియర్ నాయకుడిని కోల్పోయాం..

మాజీఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

వెంకటయ్యగౌడ్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్, ఆగస్టు 4: భారత రాష్ట్ర సమితి పార్టీకి ఒక మంచి సీనియర్ నాయకుడిని కోల్పోవడం ఎంతోబాధ కలిగించిందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మక్తల్ మండలం మంతన్ గౌడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వెంకటయ్యగౌడ్ గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆదివారం ఉదయం మంతాన్‌గౌడ్‌కు చేరుకొని వెంకటయ్య గౌడ్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీకార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే కార్యకర్త మరణించడం ఎంతో బాధ కలిగిస్తున్నదని అ న్నారు. కార్యకర్త కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

ప్రజలభద్రతే పోలీస్‌శాఖ లక్ష్యం

ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్న ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్

ఊట్కూర్, ఆగస్టు 4: ప్రజల ధన, మాన ప్రాణాలకు భంగం లేకుండా రక్షణ కల్పించడమే లక్ష్యంగా పోలీస్ శాఖ కృషి చేస్తున్నదని ఇన్‌చార్జి ఎస్సై నవీద్ అన్నారు. ఆదివారం ఎస్పీ యోగేశ్‌గౌతమ్ ఆదేశాల మేరకు మండలకేంద్రంతో పాటు చిన్నపొర్ల, పెద్దపొర్లలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గ్రామాలలో ఎటువంటి ఘర్షణలు, మత ఘర్షణలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఏఎఫ్ అసిస్టెంట్ కమాండర్ కిశోర్ కుమార్ రావు, ఇన్‌స్పెక్టర్లు రవీంద్రా రోషన్, రాజు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో ఫ్రెండ్‌షిప్ డే

పిల్లలమర్రిలో స్నేహితుల దినోత్సవం జరుపుకుంటున్న పూర్వ విద్యార్థులు

కావేరమ్మపేట జెడ్పీహెచ్ఎస్‌లో పాఠశాలలో..

జడ్చర్ల, ఆగస్టు 4: జడ్చర్ల మండలం కావేరమ్మపేట జెడ్పీహెచ్ఎస్‌లో ఆదివారం ఫ్రెండ్‌షిప్ డేను ఘనంగా నిర్వహించారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్సెస్సీ-2001 బ్యాచ్ కు చెందిన పూర్వవి ద్యార్థులు ఉన్నత పా ఠశాలలో కలుసుకొని, ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. కార్యక్రమంలో మౌలానా, అక్బర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్‌నగర్ అర్బన్, జూలై 4: జిల్లా కేంద్రంలోని పిల్లలమర్రిలో ఆదివారం స్నేహితుల దినోత్సవం రోజున పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1997-98 బ్యాచ్‌కు చెందిన బీపీహెచ్ఎస్ స్కూల్‌లో చదివి, సుమారు 26ఏండ్ల తర్వాత కలుసుకొన్నారు. కొన్ని రోజుల క్రితం పూర్వవిద్యార్థి బాలరాజు మరణించగా, ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తోటి స్నేహితులకు అండగా ఉంటామన్నారు. కాగా జిల్లాకేంద్రంలోని పిల్లలమర్రిలో ఆదివారం స్నేహితుల దినోత్సవం రోజున పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 1997-98 బ్యాచ్‌కు చెందిన బీపీహెచ్ఎస్ స్కూల్‌లో చదివి, సుమారు 26ఏండ్ల తర్వాత కలుసుకొన్నారు.

ఫ్రెండ్షిప్ డే బ్యాండ్‌తో చిన్నారులు

మక్తల్, ఆగస్టు 4: స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మక్తల్ పట్టణంలోని శాంతినికేతన్ పాఠశాలలో చిన్నారులు నాకు నువ్వు.. నీకు నేను. మనిద్దరం చిరకాలం మంచి స్నేహితులుగా ఉం డాలంటూ చిన్నారులు ఫ్రెండ్షిప్ బ్యాండ్ క ట్టుకొన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ టీవీ చారి, ప్రిన్సిపాల్ రోహిణి, అధ్యాపక బృందం, విద్యార్థులు ఉన్నారు.

జేపీఎన్‌సీఈ కళాశాలలో

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 4: జేపీఎన్‌సీఈ పూర్వ విద్యార్థుల (బీటెక్ 2000-04 బ్యాచ్) ఆత్మీయ సమ్మేళనం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు రిసార్ట్‌లో నిర్వహించినట్లు ఆ కళాశాల చైర్మన్ రవికుమార్ ఆదివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి దేశవిదేశాల్లో స్థిరపడిన జేపీఎన్‌సీఈ పూర్వవిద్యార్థులు 62 మంది హాజరయ్యా రు. 20ఏండ్ల తర్వాత కలుసుకున్నారు. కళాశాలకు అటానమస్ రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఉన్నత స్థాయిలో స్థిరపడేందుకు కృషిచేసిన కళాశాల చైర్మన్ కేఎస్.రవికుమార్‌ను విద్యార్థులు సన్మానించారు.

మక్తల్‌లో ఫ్రెండ్‌షిప్ బ్యాండ్ కట్టుకుంటున్న చిన్నారులు

జేపీఎన్‌సీలో కేక్ కట్ చేస్తున్న కళాశాల చైర్మన్ రవికుమార్ , పూర్వవిద్యార్థులు

ధన్వాడలో అంజన్నకు పూజలు చేస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో అమావాస్య పూజలు

మక్తల్, ఆగస్టు 4: మక్తల్ మండల వ్యాప్తంగా ఆలయాల్లో ఆదివారం అమావాస్య పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం ప్రారంభం, అమావాస్య సందర్భంగా ఆదివారం మక్తల్ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంతో పాటు మండలంలోని అన్ని ఆలయాల్లో తెల్లవారుజామునే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం చేపట్టారు. మధ్యాహ్నం మహామంగళ హారతి అనంతరం ఖానాపూర్ రాములు, లక్ష్మీ దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చిన్నకృష్ణయ్య పాల్గొన్నారు.

అంజన్నకు ప్రత్యేక పూజలు

మరికల్, ఆగస్టు 4: మండల కేంద్రంలోని హనుమాన్‌వాడ ఆంజనేయ స్వామి ఆలయం, పడమటి ఆంజనేయ స్వామి దేవాలయం, మద్వార్ రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం అమావాస్యను పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

నారాయణపేటరూరల్,నారాయణపేట ఆగస్టు 4: మండలంలోని వివిధ గ్రామాల్లో ఆలయాల్లో భక్తులు అమావాస్య ను పురస్కరించుకొని పూజలు చే శారు. ఏక్లాస్‌పూర్‌లోని బాలాజీస్వామికి పూజలు, అభిషేకం, అలంకరణ చేశారు. ఆఖరి శుక్రవారం జాతర ఉత్సవాలు జరుగుతా యి. అయ్యప్పస్వామి ఆలయం లో స్వామి వారి మూలవిరాట్ జల,ఫల, చందన, భ స్మ, పంచామృతాభిషేకాలు, పు ష్పాలంకరణ, నైవేద్యం, తీర్థప్రసాద వితరణ చేశారు.

ధన్వాడలో..

ధన్వాడ, ఆగస్టు 4: ఆదివా రం అమావాస్యను పురస్కరించుకొని మండల కేంద్రంలోని బురుజుగడ్డ ఆంజనేయ స్వామి, గుండు ఆంజనేయస్వామి మార్కేండేయ స్వామి, కోటపక్కవిధి వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రత్యేక అలంకరణలో బాలాజీస్వామి

మరికల్‌లో పూజలు చేస్తున్న భక్తులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, ఫైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిపల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794